




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
అక్టోబరు 14, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




### ఉద్యోగాలు రావాలన్నా.. పింఛన్లు రావాలన్నా
### పథకాలు అమలు కావాలన్నా.. హైడ్రా ఆగాలన్నా

# బిఆర్ఎస్ గెలవాలి

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ లోని ఎస్ పీ ఆర్ గ్రాండ్ లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్యమైన ఎన్నిక. యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారు. రేవంతు రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని హామిలు ఇచ్చారు. బాండ్ పేపర్లు రాసి ఇచ్చారు. వంద రోజలు కాదు, 7వందల రోజులు దాటినా అమలు చేయడం లేదని అన్నారు. అందుకే రేవంత్ రెడ్డికి జుబ్లిహిల్స్ ఎన్నికల్లో సురుకు తగలాలని ప్రజలు కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే రేవంత్ రెడ్డికి కనువిప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వసారు అని రేవంతు అంటడు. ఉద్యోగాలు రావాలన్నా, పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బిఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునితా గెలవాలి. రెండేళ్లలో రేవంతు రెడ్డి రాష్ట్రాన్ని అవినీతిమయంగా చేసిండు. కేసీఆర్ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దితే, అత్యంత అవినీతి రాష్ట్రంగా తయారు చేసిండు. బిల్డింగ్ పర్మిషన్ కు స్క్వేర్ ఫీట్ కు రూ. 75, ఫైనాన్స్ బిల్లు క్లియర్ కావాలంటే 12శాతం కమిషన్ ఇవ్వాలట. ఇళ్లు జాగ, భూముల సమస్యలు పరిష్కారం కావాలంటే 40శాతం భూములు రాసివ్వాలట. మొత్తం పర్సెంటేజీలు డిసైడ్ చేసిండు. ఒకప్పుడు తెలంగాణ అంటే పెట్టుబడులకు స్వర్గధామం. తెలంగాణ ఏ పథకం ప్రారంభిస్తే

(మిగతా 2వ పేజీలో)

## సంక్షేమ వసతి గృహాల్లోనూ

# ఎఫ్ఆర్ఎస్



- విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత
- పరిశీలనకు టెక్నాలజీని వినియోగించుకోవాలి
- పుస్తకాలు యూనిఫామ్ పిల్లలకు
- చేరుతున్నాయో, లేదో ధ్రువీకరించుకోవాలి
- హాస్టళ్లను సమీప టీచింగ్ ఆస్పత్రులకు అటాచ్ చేయాలి..
- విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవాలి
- సంక్షేమ శాఖల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- గ్రీన్ చానల్ ద్వారా డిమాండ్‌కు తగినన్ని నిధులు విడుదల

హైదరాబాద్: సంక్షేమ వసతి గృహాల్లో ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సిబ్బందితోపాటు విద్యార్థుల హాజరు కూ డా ఇదే విధానంలో స్వీకరించాలన్నారు. ఈమేరకు హాస్టల్ సిబ్బంది, విద్యార్థుల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు, గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. వసతిగృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నాణ్యతను తెలుసుకునేందుకు ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించి, పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలన్నారు. విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఈ ఆహారంతో విద్యార్థులకు లభించే కేలరీలను తెలుసుకోవాలని చెప్పారు.

**హాస్టళ్ల సమాచారం డాష్‌బోర్డులో...**

హాస్టల్ విద్యార్థులకు అందించే యూనిఫాంలు, పుస్తకాలు సకాలంలో సక్రమంగా అందేలా సీనియర్ అధికారులు చూసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు నిర్ధారించాలన్నారు. 'హాస్టళ్లలో ఉన్న సౌకర్యాలు, ఇతర వసతులు, వాటి నిర్వహణకు

(మిగతా 2వ పేజీలో)



## 251 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు

- మంత్రి పొంగులేటి వెల్లడి
- మంత్రి సీతక్కతో కలిసి పనుల పరిశీలన
- అధికారులతో సమీక్ష



## ట్రంప్‌కు ఇజ్రాయెల్ అత్యున్నత పురస్కారం

# ఢిల్లీ కాంగ్రెస్‌కు సెగ తగలాలి: కేటీఆర్

- జూబ్లీహిల్స్‌లో బుల్డోజర్ పాలనకు, కారు సంక్షేమానికి పోటీ
- పేదల ఇళ్లు కూల్చి రోడ్డున పడేసిన రేవంత్ సర్కార్: కేటీఆర్
- కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ప్రజలకు ఆరు గ్యారంటీలు వస్తాయి
- లేదంటే ఏమీ చేయకున్నా గెలిపించారని సీఎం అనుకుంటారు
- మాగంటి సునీత గెలుపు ఖాయం: మాజీ మంత్రి హరీశ్‌రావు



రహమత్‌నగర్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రధానంగా పోటీ పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు నడిపించే కాంగ్రెస్ పార్టీకి, ప్రజల మేలు కాంక్షించే కారు పార్టీకి మధ్యే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అన్నారు. ప్రజల సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్ కావాలో, హైడ్రా పేరుతో సామాన్య ప్రజల ఇళ్లను కూల్చేయడమే ఎజెండాగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ కావాలో



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పోటీ చేస్తుందా? లేక మజ్లిస్ పోటీ చేస్తుందా?

**లేక మజ్లిస్ పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ సింబల్ మీద పోటీ చేస్తున్నాడా?**

**అనుమానం వ్యక్తం చేసిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు**

ఇప్పుడు అందరి దృష్టి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై కేంద్రీకృతమైందని ఇప్పుడున్న పరిస్థితుల్లో జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పోటీ చేస్తుందా? లేక మజ్లిస్ పోటీ చేస్తుందా? లేక మజ్లిస్ పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ సింబల్ మీద పోటీ చేస్తున్నాడా? అన్న అనుమానం కలుగుతోందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ, ఇప్పుడున్న కాంగ్రెస్ అభ్యర్థి గతంలో ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ వచ్చిన తర్వాత, నేరుగా ఎంఐఎం అధినేత దగ్గరకు వెళ్లి కాళ్లమీద పడి ఆశీర్వాదం తీసుకున్నారు. దీన్నిబట్టి స్పష్టంగా తెలుస్తోంది.. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి ఎంఐఎంకి చెందిన వారే. గతంలో ఎంఐఎం గుర్తు 'పతంగి' మీద పోటీ చేశారు. ఇప్పుడూ ఎంఐఎంకు చెందిన వ్యక్తే, కానీ ఈసారి

(మిగతా 2వ పేజీలో)



# సంబంధాల బలోపేతానికి భారత్-కెనడా రోడ్‌మ్యాప్ ఖరారు

- పరస్పరం విశ్వాసంతో విభేదాలను పరిష్కరించుకోవాలని నిర్ణయం
- ప్రధాని మోదీ, మంత్రి జై శంకర్‌లతో కెనడా మంత్రి అనితా ఆనంద్ సమావేశం

న్యూఢిల్లీ: వాణిజ్యం, అరుదైన ఖనిజాలు, ఇంధన రంగాల్లో సహకారం బలోపేతానికి భారత్, కెనడాలు రోడ్ మ్యాప్ ఖరారు చేసుకున్నాయి. సోమవారం కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్, భారత ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లతో చర్చలు జరిపారు. 2023లో సిక్కు ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యానంతరం రెండు దేశాల మధ్య దెబ్బతిన్న సంబంధాలను

# ఢిల్లీ కాంగ్రెస్‌కు సెగ తగలాలి: కేటీఆర్

ప్రజలు నిర్ణయించుకోవాలని సూచించారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు సెగ తగిలేలా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటర్లు తీర్పు ఇవ్వాలని కోరారు. రహమత్‌నగర్ డివిజన్ క్వారీ మైదానంలో సోమవారం ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ నగరాన్ని 'హైడ్రా'బాద్‌గా మార్చి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధిని దెబ్బతీసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా ఓట్‌చోరీ అంటుంటే.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఆ పార్టీయే ఓట్‌చోరీకి పాల్పడిందని విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో 20 వేల దొంగ ఓట్లను చేర్చిందని ఆరోపించారు.



### ఇదే మోకా..

బీఆర్ఎస్ కార్యకర్తల కసి, పట్టుదల, తపన పార్టీ విజయానికి నాంది కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. 'కాంగ్రెస్ పాలనపై ఆగ్రహంతో ఉన్నవారు సీఎం రేవంత్‌రెడ్డిని తిట్టరాని తిట్లు తిడుతున్నారు. ధోకా తిన్న తెలంగాణకు ఇవాళ మోకా వచ్చింది. ప్రతి ఇంటికి వెళ్లి నిజం చెప్పాలి. గులాబీ జెండా రెపరెపలాడాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసపోయిన ప్రతి ఒక్కరినీ కలిసి బాకీ కార్డులు పంచాలి'అని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ వృద్ధులకు రూ.48 వేలు, పెళ్లి అయిన ఆడబిడ్డలకు తులం బంగారం, మహాలక్ష్మి కింద మహిళలకు రూ.40 వేల చొప్పున బాకీ ఉందని అన్నారు. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా ఇవ్వడం లేదని కేటీఆర్ ఆరోపించారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, అందులో కనీసం 5 శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.

### జూబ్లీహిల్స్‌లో కొడితేనే ఆరు గ్యారంటీలు వస్తాయి

ఆటో డ్రైవర్లు మొదలుకొని బస్ డ్రైవర్ల వరకు అందరి చూపు ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల వైపే ఉందని కేటీఆర్ అన్నారు. 'ఆటోడ్రైవర్లకు సంక్షేమ బోర్డులు పెడతామన్నారు. ఇంతవరకు అతీగతీ లేదు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇళ్లు కూలగొట్టడమా? ఎంతో మంది నిరుపేదలను కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డున పడేసింది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు కళ్లు బైర్లు కమ్మేలా కొడితేనే 6 గ్యారంటీలు వస్తాయి. కాంగ్రెస్ గెలిస్తే ఏమీ ఇవ్వకున్నా గెలిచామని, ప్రజలు తనకే ఓట్లు వేస్తారని సీఎం రేవంత్ అనుకుంటారు'అని కేటీఆర్ పేర్కొన్నారు. గలీజ్ మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని, ఇంత దివాళాకోరు సీఎంను ఎక్కడా చూడలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు.

### సునీత గెలుపు ఖాయం: హరీశ్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖాన వైద్యులకు జీతాలు కూడా చెల్లించలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. 'అధికారం చేపట్టిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని కాంగ్రెస్ నాయకులు వాగ్దానం చేశారు. ఏళ్లు గడుస్తున్నా నెరవేర్చలేదు. ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు ఖాయమే. భారీ మెజారిటీ కోసమే మేమంతా ప్రయత్నం చేస్తున్నాం. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన దివంగత మాగంటి గోపీనాథ్.. నియోజకవర్గ అభివృద్ధితో తన కంటు ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ఆయన ఆశయాలు నేరవేర్చాలన్నా, కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలన్నా బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి'అని హరీశ్‌రావు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, నేతలు వద్దిరాజు రవిచంద్ర, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కౌశిక్ రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ముఠా గోపాల్, మల్లారెడ్డి, వివేకానంద్‌గౌడ్, సుధీర్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్ రావు, దాసోజు శ్రవణ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, రెడ్యానాయక్, శ్రీనివాస్‌గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, దాస్యం విజయ్ భాస్కర్, రావుల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సునీత కంటతడి.. ఓదార్చిన సబిత

ఎస్పీఆర్ హిల్స్‌లో సోమవారం నిర్వహించిన జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి, దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆమె ప్రసంగిస్తున్న సమయంలో తన భర్తను తలుచుకుని కన్నీరు పెట్టుకున్నారు. దీంతో ఒక్కసారిగా వేదికపై ఉన్న నాయకులు మౌనంగా ఉండిపోయారు. పక్కనే ఉన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సునీతను ఓదార్చారు.

# 251 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు

ఎస్ఎస్ తాడ్వాయి: మేడారం జాతర పనులకు రూ.251 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి ములుగు జిల్లా మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేడారం పర్యటన సందర్భంగా రూ.101 కోట్లు మంజూరు చేయగా, వీటిలో రూ.71 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచినట్లు తెలిపారు. గతంలో మంజూరైన జాతర ఏర్పాట్ల నిధులు రూ.150 కోట్లు కలిపి దశలవారీగా శాశ్వత ప్రాతిపదికన ఆలయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మే డారం జాతరకు వచ్చే నిధులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా జంపన్న వాగులో వరదలాగా జారిపోకుండా.. గిరిజనుల ఆరాధ్య దైవాల ప్రాంగణాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. పనులు ఎటువంటి ఆటంకాలు లేకుండా సాగేలా కలెక్టర్, ఎస్పీలకు సూచనలు ఇచ్చామన్నారు.



### నాపై ఎవరూ ఫిర్యాదు చేసే చాన్సే లేదు..

మేడారం పనుల విషయంలో కొండా సురేఖ అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు వార్తలు వస్తున్నాయని మీడియా సమావేశంలో విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన స్పందిస్తూ 'నేనేంటో అందరికీ తె లుసు. రూ.70 కోట్ల కాంట్రాక్ట్ పనులకు తాపత్రయపడే అవసరం నాకు లేదు. నాపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మడం లేదు. అధిష్టానానికి ఫిర్యాదు చేసే చాన్సే లేదు. ఆ వార్తలను నేను నమ్మడం లేదు'అని బదులిచ్చారు. జాతరలోపు నెలకు రెండుమూడు సార్లు జాతర అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. తాను రాకున్నా మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. సమావేశంలో ఎంపీ బలరాం నాయక్, కలెక్టర్ పాల్గొన్నారు.

## మీ సేవ ద్వారా కొత్త షెడ్యూల్ కులాల
# వర్గీకరణ అమలు

అప్‌డేట్ చేశాం. ఇకపై పౌరులు తమ వర్గానికి సరిపడే ధ్రువపత్రాలను సులభంగా పొందగలరు," అని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణ చట్టం నంబర్ 15-2025 మరియు జీ.ఓ.ఎంఎస్. నంబర్ 9 (షెడ్యూల్ కులాల శాఖ, తేదీ 14-04-2025) ప్రకారం ఈ వర్గీకరణ వ్యవస్థను మీ సేవలో అమలు చేసినట్లు ఆయన తెలిపారు. "రిజర్వేషన్లను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేయడంలో ఈ చర్య కీలకమైన ముందడుగు," అని ఆయన అన్నారు. ఈ మార్పులతో ప్రతి సంవత్సరం మీ సేవ ద్వారా షెడ్యూల్ కుల ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసే నాలుగు లక్షల మంది పౌరులు ప్రయోజనం పొందనున్నారని మంత్రి వెల్లడించారు. అంతేకాకుండా, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బీసీ కుల ధ్రువపత్రాల పునర్ముద్రణ (రీఇష్యూ) సదుపాయాన్ని కూడా ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. "పునర్ముద్రిత ధ్రువపత్రంలో ఆమోదించిన అధికారి, పునర్ముద్రణ తేదీ వివరాలు స్పష్టంగా ఉంటాయి. ఇది ప్రజలకు మరింత సౌలభ్యం కలిగించే డిజిటల్ చర్య," అని ఆయన వివరించారు. ప్రజా సేవల డిజిటల్ రూపాంతరంపై దృష్టి సారిస్తూ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "మీ సేవను ప్రతి పౌరుడికి వేగవంతమైన, న్యాయమైన, ఖచ్చితమైన సేవలు అందించే వేదికగా మేము తీర్చిదిద్దుతున్నాం. ఈ చర్యలు తెలంగాణ ప్రభుత్వం సమానత్వం, సాంకేతిక సాధికారత పట్ల చూపిస్తున్న నిబద్ధతను ప్రతిబింబిస్తాయి," అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మీ సేవ కేంద్రాలు మరియు అధికారిక మీ సేవ వెబ్‌సైట్ ద్వారా ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.

## కర్ణాటక ఓటర్ల జాబితా
## మోసాలపైసిట్ ఏర్పాటుకు సుప్రీం నో

న్యూఢిల్లీ: బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ) ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది. 'మేము పిటిషనర్ తరఫు వాదనలు విన్నాం. ప్రజా ప్రయోజన పిటిషన్ (పిల్)గా దాఖలైన ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించడానికి మేము సిద్ధంగా లేము. పిటిషనర్ కావాలంటే ఎన్నికల సంఘం ముందు తన అభ్యర్థనను ఉంచవచ్చు'అని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం తమ అభ్యర్థనపై నిర్ణయం తీసుకోవడానికి గడువు విధించాలని ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున న్యాయవాది రోహిత్ పాండే చేసిన అభ్యర్థనను సైతం ధర్మాసనం త్రోసిపుచ్చింది. ఇలాంటి సందర్భాల్లో తగిన న్యాయ మార్గాలను అనుసరించవచ్చని సుప్రీం సూచించింది.



## సంబంధాల బలోపేతానికి
# భారత్-కెనడా రోడ్‌మ్యాప్ ఖరారు

పునరుద్ధరించుకోవడమే లక్ష్యంగా ఆమె భారత్‌కు రావడం తెల్సిందే. రెండు దేశాల వ్యూహాత్మక ప్రాముఖ్యతలు, ప్రపంచ ఆర్థిక పరిణామాల ఆధారంగా వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో సాధ్యమైనంత త్వరగా మంత్రుల స్థాయి చర్చలు ప్రారంభించాలని జై శంకర్, అనితా ఆనంద్ నిర్ణయించారు. ఈ సందర్భంగా కెనడా గడ్డపై ఖలిస్తానీ వేర్పాటు వాదులు సాగిస్తున్న కార్యకలాపాలపై జై శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు పక్షాలు పరస్పర ఆందోళనలు, సున్నితమైన అంశాలపై నిర్మాణాత్మక, సమతుల్య భాగస్వామ్యాన్ని కొనసాగించేందుకు ఇరువురు నేతలు అంగీకారానికి వచ్చారు. ఈ మేరకు వారు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. 'భారత్, కెనడా ప్రధాన మంత్రులు నాలుగు నెలల క్రితం రెండు దేశాల సంబంధాల్లో కొత్త ఊపును తెచ్చేందుకు ప్రాధాన్యతలను నిర్దేశించారు. వాటికి అనుగుణంగా, ఉమ్మడి ప్రజాస్వామ్య విలువలు, సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకుంటూ పరస్పర గౌరవం ఆధారంగా కొత్త రోడ్‌మ్యాప్‌పై ఏకాభిప్రాయానికి చేరుకున్నాం'అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కెనడా యురేనియం సరఫరాదారులతో భారత అణు ఇంధన సంస్థ అధికారులు జరుపుతున్న చర్చలను ఇద్దరు నేతలు స్వాగతించారు. అంతకు ముందు, అనితా ఆనంద్ ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. వాణిజ్యం, టెక్నాలజీ, ఇంధనం, వ్యవసాయం, ప్రజల మధ్య సహకారం పెంచుకునే అంశాలను మంత్రి అనితా ఆనంద్‌తో చర్చించినట్లు మోదీ ఎక్స్‌లో తెలిపారు. కెనడా ప్రధాని కార్నీతో చర్చలకు ఆసక్తితో ఎదురు చూస్తున్నానన్నారు.



## సంక్షేమ వసతి గృహాల్లోనూ ఎఫ్ఆర్ఎస్

సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు డాష్‌బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలి. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులను సంక్షేమ హాస్టళ్లతో అనుసంధానించాలి. హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలి. అత్యవసర సమయాల్లో వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలి. 24 గంటలూ ఆన్‌లైన్‌లో వైద్యులు అందుబాటులో ఉండేలా హాట్‌లైన్ ఏర్పాటు చేయాలి. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తరచూ హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సేవలను పరిశీలించాలి'అని రేవంత్ పేర్కొన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, సిబ్బంది జీతాలు, డైట్ చార్జీలు, నిర్వహణకయ్యే నెలవారీ ఖర్చులు, బకాయిల చెల్లింపునకు సంబంధించి సమగ్ర నివేదికను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్‌ను సీఎం ఆదేశించారు.

### మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయండి

హాస్టళ్ల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి నిధులను సమీకరించాలని, వాటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నిధుల విడుదల కోసం ప్రతి నెలా గ్రీన్ చానల్ ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు అందించే సేవలను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని, అవసరమైన యాప్‌లను రూపొందించాలని నిర్దేశించారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద సంక్షేమ విద్యాసంస్థలకు రూ.60 కోట్లు ప్రత్యేకంగా కేటాయించగా... ఇందుకు సంబంధించిన చెక్కులను ఆయా శాఖల సీనియర్ అధికారులకు అందించారు. ఈ నిధులను హాస్టళ్లలో మరమ్మతులు, తాత్కాలిక సిబ్బంది జీతాలు, డైట్ చార్జీలు, ఇతర అత్యవసర పనులకు వినియోగించుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు సీఎం చెప్పారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శి వి.శేషాద్రి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్‌కు
## ఇజ్రాయెల్ అత్యున్నత పురస్కారం

వెల్లడించారు. రానున్న నెలల్లో సమయం, వేదిక నిర్ణయించి అందజేయనున్నట్టు తెలిపారు. బందీల విడుదల చరిత్రాత్మక శాంతి ఒప్పందాన్ని సాధించడంలో చేసిన కృషికి గాను ఈ గౌరవాన్ని అందుకోడానికి ట్రంప్ అర్హుడని ఆయన పేర్కొన్నారు. ఇజ్రాయెల్ లోనే కాకుండా మధ్య ప్రాచ్యంలో శాంతియుత భవిష్యత్తును నెలకొల్పడానికి ట్రంప్ పునాది వేశారని కొనియాడారు.

## రిజర్వేషన్లపై సుప్రీం కోర్టుకు వెళ్తాం

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఖర్గే అభినందించారని ఆయన తెలిపారు. రిజర్వేషన్లపై, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు జారీ చేసిన జీవోపై రాష్ట్ర హైకోర్టు 'స్టే' విధించినందున దీనిపై సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నట్లు చెప్పారు. 'స్టే'ను తొలగించాల్సిందిగా సుప్రీంను కోరుతూ సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేయనున్నట్లు ఆయన వివరించారు. హైకోర్టులో జరిగిన విషయాలు, సుప్రీంలో దాఖలు చేయనున్న పిటిషన్ గురించి ఖర్గేకు వివరించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసే పిటిషన్‌లో తమ పార్టీలోని పలువురు ముఖ్య నాయకులు కూడా ఇంప్లీడ్ కానున్నారని ఆయన చెప్పారు.

### సమాచార లోపంతో సమస్య..

మంత్రుల మధ్య తలెత్తిన వివాదాల గురించి విలేకరులు ప్రశ్నించగా, చిన్న సమాచార లోపంతో తలెత్తిన సమస్యే తప్ప ఎటువంటి అభిప్రాయ భేదాలు లేవని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ ఓ కుటుంబంలా అందరూ కలిసి ఉన్నారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సమక్షంలో అందరమూ చర్చించి పరిష్కరించుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు.

## కాంగ్రెస్‌లోకి ఎర్ర శేఖర్..
## ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

సొంత తమ్ముడినే హత్య చేశారు. రేపు ఎమ్మెల్యే పదవి కోసం నన్ను కూడా చంపొచ్చు. ఇలాంటి వారి కోసం జడ్ కేటగిరి సెక్యూరిటీ అడగాలా?. ఫ్యాక్షన్ రాజకీయాలు చేయాలని నాకు లేదు. సంచులు తీసుకెళ్లేవారికి పార్టీలో చోటులేదు. ఎర్ర శేఖర్ కాంగ్రెస్‌లో చేరడానికి వీలులేదు. మోసం చేసి పోయినవారికి మళ్లీ ఎంట్రీలేదు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

## చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కన్నుమూత

హైదరాబాద్ : గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్న చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే, సీనియర్ జర్నలిస్టు కొండా లక్ష్మారెడ్డి సోమవారం ఉదయం 5.30 గంటలకు కన్నుమూశారు. ఆయనకు భార్య సరళ, కుమారుడు విజిత్ రెడ్డి, కుమార్తె ప్రతిమా రెడ్డి ఉన్నారు. లోగడ ఆయన వార్తా సంస్థను స్థాపించినందున ఎన్ఎస్ఎస్ లక్ష్మారెడ్డిగా గుర్తింపు పొందారు. లక్ష్మారెడ్డి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. చేవెళ్ళ ఎమ్మెల్యేగా, ఎన్ఎస్ఎస్ వార్తా సంస్థ స్థాపకుడిగా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా, జూబ్లీహిల్స్ జర్నలిస్టు కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షునిగా ఆయన సేవలందించారని ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి కొనియాడారు. లక్ష్మారెడ్డి మృతి పట్ల ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఇంకా అనేక రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి లక్ష్మారెడ్డి నివాసానికి చేరుకుని సంతాపం వ్యక్తం చేశారు. %ూశ్రీంశీ =ఝు% - నామినేషన్ల ప్రక్రియ షురూ మహాప్రస్థానంలో అంత్యక్రియలు లక్ష్మారెడ్డి భౌతికకాయానికి సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. లక్ష్మారెడ్డి సమీప బంధువు చేవెళ్ళ నియోజకవర్గం బిజెపి లోక్‌సభ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్కాజిగిరి లోక్‌సభ సభ్యుడు ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, మన తెలంగాణ దినపత్రిక ఎడిటర్ దేవులపల్లి అమర్ తదితరులు హాజరయ్యారు.

## కొత్త మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్: కొత్త మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అనిల్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల రుసుం పెట్టారని పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. లాటరీలో షాపు దక్కకపోతే రూ.3 లక్షలు ఆబ్కారీ శాఖకే వెళ్తాయని పిటిషనర్ పేర్కొన్నారు. షాపు దక్కకుంటే డబ్బు తిరిగి వచ్చేలా ఆబ్కారీ శాఖను ఆదేశించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. లిక్కర్ పాలసీపై జారీ చేసిన జివొ 93ను కొట్టివేయాలని పిటిషనర్ కోరారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ కమిషనర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

## సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం .



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, అక్టోబర్ 13.తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ మరియు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు పీవీ శ్రీనివాస్ రావు , మరియు దేశాల భూపాల్ , ముఖ్య అతిథులుగా హాజరైన వారు. రిటైర్డ్ జడ్జీలు మరియు రిటైర్డ్ న్యాయమూర్తులు, సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాదులు కూడా పాల్గొన్నారు.జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి , ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి.డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, "సమాచార హక్కు చట్టం కేవలం చట్టం మాత్రమే కాదు, ఇది ప్రజలకు అధికారాన్ని ఇచ్చే సాధనం. ప్రతి పౌరుడు ఈ హక్కును తెలుసుకొని వినియోగించుకోవాలి" అన్నారు.రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి , మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సమాచార హక్కు చట్టంపై స్పష్టత కల్పిస్తామని తెలిపారు.సమావేశంలో రాష్ట్ర కమిషనర్లు ప్రజలకు సమాచార హక్కు చట్టం యొక్క అవసరాన్ని, దాన్ని ఎలా వినియోగించుకోవాలో మరియు దుర్వినియోగం చేసే అధికారులపై తీసుకునే చర్యలను వివరించారు.

సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12న అమల్లోకి వచ్చింది, ఇది రాజ్యాంగంలోని 19వ మరియు 22వ ఆర్టికల్స్ ఆధారంగా ప్రజలకు వాక్స్వాతంత్ర్యం మరియు సమాచారాన్ని పొందే హక్కు కల్పిస్తుంది.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్షులు మరియు వారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రజల్లో అవగాహన పెంపునకు, పారదర్శక పాలనకు, అవినీతి నిర్మూలనకు కట్టుబడి పనిచేస్తున్నట్లు నేతలు తెలిపారు.జగిత్యాల జిల్లా సమాచారం:ఈ కార్యక్రమం సందర్భంగా జగిత్యాల జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నియమించబడ్డారు.జిల్లా అధ్యక్షునిగా వోడ్నాల రామారావు ప్రధాన కార్యదర్శిగా గట్ల ప్రకాష్ , జిల్లా అధికార ప్రతినిధిగా చింత సూర్యనారాయణ ప్రసాద్ , జిల్లా కన్వీనర్గా బద్రి సృజన్ కుమార్, కో-కన్వీనర్గా గోన అక్షయ నియమితులయ్యారు.ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షునిగా బుర్రాన్ నాగరాజు , కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షునిగా అబ్బోరి రాజనర్సయ్య , అధికార ప్రతినిధిగా కైలాస సాయి కృష్ణ నియమించబడ్డారు. జిల్లా అధ్యక్షుడు వోడ్నాల రామారావు మాట్లాడుతూ, "త్వరలోనే జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, సమాచార హక్కు చట్టం అమలు పై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తదుపరి రాష్ట్ర కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తాము. ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంచుకొని, సమస్యల పరిష్కారానికి ఈ చట్టాన్ని వినియోగించుకోవాలి" అని తెలిపారు.



## మైపతి అరుణ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### బొమ్మలరామారం ఎస్ ఐ కి వినతి పత్రం

### అందించిన బొమ్మల రామారం మండల కమిటీ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి త మండల అధ్యక్షులు కృష్ణ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా లంబాడి, కోయ, గోండు ల మధ్య జరుగుతున్న వివాదంలో భాగంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుల మైపతి అరుణ్ గారు యావత్ లంబాడ జాతిని కించపరిచి లంబాడీల యొక్క ఆత్మ గౌరవం మీద, మరియు లంబాడీల అస్తిత్వం మీద అనుచిత వాక్యాలతో దుర్భాసలాడిన అరుణ్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, ప్రజాస్వామ్యంలో ఏదైనా ఉంటే కోర్టులు లాండ్ ఆగని గౌరవించి సమస్యలను పరిష్కరించుకోవాలి కానీ వ్యక్తిగత తగదాలకు పోవద్దని రాజ్యాంగం సూచిస్తుంది దాన్ని అధిగమించి మదమెక్కి రాజకీయ నాయకుల ముసుగులో అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ఆదివాసి లంబాడీల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ కోరారు,ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం బొమ్మలరామారం మండల అధ్యక్షులు దేవేందర్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు అరుణ్ నాయక్,యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ నాయక్, పాండు నాయక్,మహేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ విజేత లకు బహుమతులు అందజేత....



మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్లోని నీలిమ గ్రీన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ సి.వో. ఈ. సి.ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అవార్డు పంపిణీ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకుడు, ఛైర్మన్ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై, విజేతలు, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుల గ్రహీతలు, బెస్ట్ వికెట్కీపర్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్మన్లకు మెమెంటోలు , షీల్డ్స్ అందజేశారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన ప్రసంగంలో "క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. ఇలాంటి అకాడమీలు భవిష్యత్తు క్రీడా ప్రతిభావంతులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి," అని పేర్కొన్నారు.విజేతలు, వారి తల్లిదండ్రులను వారి నిరంతర ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, అకాడమీ ఫౌండర్ శ్రీ మానస్ ముట్టవారపు, కోచులు దివాకర్, విష్ణు లను, వారి అద్భుత శిక్షణా నైపుణ్యాలు , యువ క్రీడాకారుల ప్రతిభాభివృద్ధిలో చేసిన అంకితభావం కోసం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంలో వారికి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో శరత్, రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, మధు, సతీష్, సహా అనేక చిన్నారులు, తల్లిదండ్రులు, కోచులు , గ్రౌండ్ సిబ్బంది ఘనంగా పాల్గొన్నారు, కార్యక్రమాన్ని మరింత స్ఫూర్తిదాయకంగా, ఘనతవంతంగా స్మరణీయంగా తీర్చిదిద్దారు.



## సంస్థాన్ లో మాజీ స్పీకర్ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 13( వార్త మిర్రర్ ) నారాయణపూర్

మండల కేంద్రంలోతెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ స్పీకర్ ప్రస్తుత శాసనమండలిలో ప్రతిపక్ష నేత విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ బ్రహ్మశ్రీ సిరికొండ మధుసూదనా చారి 69 వ జన్మదిన వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాజకీయాలలో ఉన్నత పదవులు అధిరోహించాలని స్వర్ణకార సంఘం తరఫున కోరుకుంటున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ కార సంఘం మండల అధ్యక్షులు దాసోజు వెంకటాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్ చారి,జిల్లా నాయకులు చోల్లోటి యాదగిరిచారీ, రాచకొండ యాదగిరి చారి,కట్ల భాస్కరాచారి, రాచకొండ రామ్మూర్తి చారి, వజ్రాల వెంకటాచారి, కొండపర్తి వెంకటాచారి, సంబోజు సురేష్ చారి,కూరెళ్ళ జలంధర చారి,గుంటోజు కుమార చారి తదితరులు పాల్గొన్నారు

## చిన్నారుల కలల లోకం లోకి అడుగులు

### - ప్రగతిలో 3డి ప్లానిటోరియం అనుభవం




వార్త మిర్రర్ రాయికల్ అక్టోబర్ 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ప్రగతి పాఠశాలలో సోమవారం నిర్వహించిన 3డి ప్లానిటోరియం విజ్ఞాన కార్యక్రమం అన్ని వయసుల విద్యార్థులను ఆకట్టుకుంది. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు నక్షత్రాలు, గ్రహాలు, గెలాక్సీల అద్భుత ప్రపంచాన్ని ప్రత్యక్షంగా వీక్షించి మంత్రముగ్ధులయ్యారు. చిన్న తరగతుల విద్యార్థులకు సౌరమండల పరిచయం, భూమి%-%చంద్రుని కదలికలు, పగలు%-%రాత్రి మార్పు, ఋతువుల మార్పు వంటి అంశాలను సరళంగా చూపించగా, పెద్ద తరగతుల విద్యార్థులకు నక్షత్ర సమూహాలు, గెలాక్సీలు,బ్లాక్ హోల్లు,అంతరిక్ష పరిశోధనలు, ఉపగ్రహాల ప్రయాణం వంటి అధునాతన విషయాలను 3డి రూపంలో ప్రదర్శించారు. విద్యార్థులు తాము తరగతుల్లో చదివిన విషయాలను ప్రత్యక్షంగా వీక్షించడంతో ఆసక్తి మరింత పెరిగింది. శాస్త్ర విజ్ఞానం, ఖగోళ శాస్త్రంపై ఆసక్తి కలిగించే ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాల నడుమ సాగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ మాట్లాడుతూ ం విజ్ఞానం వినోదంతో మిళితమైతేనే విద్యార్థుల్లో ఆసక్తి పుడుతుంది. ఇలాంటి ప్రదర్శనలు పిల్లల్లో ఊహాశక్తి, ప్రశ్నించే స్వభావం, పరిశోధనా దృక్పథం పెంపొందిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణలో ఉపాధ్యాయులు సక్రియంగా పాల్గొనగా, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై 3డి ప్రదర్శనను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయశ్రీ, అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎస్ఐఆర్-ఐఐసిటిలో సస్టేనబుల్ ఆర్గానిక్ సింథసిస్ కెమికల్ బయాలజి అంతర్జాతీయ సదస్సు






సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 13... సిఎస్ఐఆర్...ఐఐసిటిలో సోమవారం తార్నాక ఐఐసీటీ క్యాంపస్ లో ఫ్రంటియర్స్ ఇన్ సస్టైనబుల్ ఆర్గానిక్ సింథసిస్ అండ్ కెమికల్ బయాలజీ అనే పేరుతో అంతర్జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. రెండు రోజుల జాతీయ సింపోజియం సోమవారం ప్రారంభమైంది. ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సింపోజియం ప్రారంభ సదస్సులో ప్రముఖ పారిశ్రామిక వేత్త భీమారావు, ఆర్గానిక్ కెమిస్ట్రీ ప్రముఖ సైంటిస్టు ప్రొ. చంద్రశేఖరన్, ప్రొఫెసర్ గణేష్ పాండే, డా. జెఎస్ యాదవ్, సదస్సు కన్వీనర్ డా.చాడ రాజిరెడ్డి, భారతదేశంతో పాటు అమెరికా, జర్మనీ, సింగపూర్, ఫ్రాన్స్ నుంచి వక్తలు హాజరైయ్యారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఇటీవల రసాయన శాస్త్రాల్లో స్థిరత్వంపై ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. పర్యావరణ అనుకూల సాంకేతిక పరిజ్ఞానాలపై వినూత్న వ్యూహాలను రూపొందించడానికి ఈ జాతీయ సింపోజియం ఎంతగానో దోహదపడుతుందన్నారు. రసాయన జీవశాస్త్రంలో స్థిరమైన విధానాలపై దృష్టిసారిస్తూ గ్రీన్ కెమిస్ట్రీకి అందరూ కృషి చేయాలన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రయోగాల్లో రసాయన ఉత్పత్తులలో ప్రకృతిని పాడు చేయకుండా చేసే విధానాలపై ఈ వేదిక ద్వారా వక్తలు చర్చించారు. ప్రయోగాల్లో ఉపయోగించే ముడి పదార్థాలను వ్యర్థాలను కన్వర్షన్గా ఉండేలా యువ శాస్త్రవేత్తలు దృష్టిసారించాలన్నారు. స్థిరత్వ సూత్రాలకు అనుగుణంగా కొత్త అణువులు, పదార్థాలు, ఔషధాల ఆవిష్కరణకు ఈ సదస్సు కీలకంగా మారనుందనీ సదస్సు కన్వీనర్ ఐఐసిటీ చీఫ్ సైంటిస్టు చాడ రాజిరెడ్డి పేర్కొన్నారు.120 మంది పరిశోధక విద్యార్థులు పోస్టర్ ప్రదర్శన చేశారు.యువ శాస్త్రవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు, పరిశోధక విద్యార్థులు దాదాపు 500 ప్రతినిధులు హాజరయ్యారు.



## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ట్రైనర్ సర్టిఫికెట్ అందుకున్న జిశాన్ పటేల్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్లోని క్షత్రియా హోటల్లో ఇంపాక్ట్ ఇంటర్నే షనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన టి టి డబ్ల్యు ఎస్ 247వ బ్యాచ్ ట్రైనింగ్ ప్రోగ్రాం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిషాన్ పటేల్ కు ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వర్ రావు,కె. మాధవి, రామచంద్రుడు, ఎల్. రమేశ్ , మరియు ఇన్చార్జ్ రమేశ్ పర్వతం గార్ల చేతులమీదుగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ట్రైనర్ సర్టిఫికెట్ ను అందించారు.ఈ సందర్భంగా మెంటార్ తులసి కృష్ణ మరియు మెంటార్ ఉమర్ మాట్లాడుతూ జిషాన్ పటేల్ ప్రతిభను అభినందించారు. ట్రైనింగ్ సమయంలో జిషాన్ పటేల్ చూపిన నాయకత్వ నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సానుకూల దృక్పథం అందరికీ ప్రేరణగా నిలిచాయి అన్నారు జిషన్ పటేల్ కు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ తరఫున వారి భవిష్యత్తుకు కార్యక్రమాలను అందిస్తూ వారు ఈ రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని శు భాకాంక్షలు తెలిపారు.

## సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



మిర్యాలగూడ అక్టోబర్ 13:-( వార్త మిర్రర్) గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల నాయకులు పిల్లుట్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 నెలలుగా గ్రామాలలో పాలన వ్యవస్థ లేకపోవడంతో అనేక సమస్యలు నెలకొన్నాయని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో పారిశుధ్యమ్, వీధి దీపాలు అస్తవ్యస్తంగా మారాయని సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్థానిక సమస్యలు ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన కోసం గ్రామస్థాయిలో ఉద్యమాలు జరిపి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాటాలు చేసి ఎర్రజెండా అభ్యర్థులను గెలిపించాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి ఎం.రవినాయక్, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, మండల నాయకులు చౌగాని వెంకన్న, ఉన్నాం వెంకటేశ్వర్లు , సైదమ్మ , కృష్ణయ్య పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాల గురించి బాలికలు తెలుసుకోవాలి

### జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్





మిర్యాలగూడ , అక్టోబర్ 13:- (వార్త మిర్రర్) చట్టాలు, హక్కుల గురించి బాలికలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని మిర్యాలగూడ రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం ట్రైబల్ గర్ల్స్ రెసిడెన్షియల్ కాలేజీ, స్కూల్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరుపుకోవాల్సిన ఆవశ్యకత గురించి తెలిపారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా రాజ్యాంగం కల్పించిన హక్కులు ఆ హక్కుల ద్వారా ఏర్పడిన చట్టాలు ఆ చట్టాల ద్వారా ఏర్పడిన రక్షణ ఉదాహరణకు ఫోక్సో, ర్యాగింగ్, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ ఉమెన్ ట్రాఫికింగ్ యాక్ట్ గృహహింస చట్టం, గర్భస శిశు లింగ నిర్ధారణ చట్టం, తదితర చట్టాలపైన పూర్తి అవగాహన కల్పించారు. జూనియర్ సివిల్ జడ్జి పిల్లలతో ఇంటరాక్టివ్ మెథడ్ లో వారి ప్రాబ్లమ్స్ ని సమస్యలను ఏ విధంగా పోలీస్ స్టేషన్, కోర్టు వరకు తీసుకు రావచ్చని తద్వారా ఏ విధంగా న్యాయం పొందవచ్చునో తెలిపారు. బ్యాడ్ టచ్ గుడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని ఎవరైనా దురుద్దేశం, దుర్బుద్ధితో వ్యవహరిస్తే వారి పైన చట్టం కింద ఫిర్యాదు చేయాలని సూచించారు.సీనియర్ న్యాయవాది ధూపాటి మట్టయ్య మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను యువత ప్రశ్నించి పొందాలన్నారు. సమాజంలో బాలికల అభివృద్ధి చెందినప్పుడే ఆ దేశం అభివృద్ధి చెందుతుందని వారికి సంబంధించిన హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. సదస్సులో మండల న్యాయ అధికార సేవాసంస్థ సభ్యులు, ప్యానెల్ అడ్వకేట్స్ రాయారపు భాస్కర్ నాయుడు, డి. రాజశేఖర్ నాయక్, చెలిమల పద్మయ్య, డి.బాలునాయక్, పారా లీగల్ వాలంటీర్స్ మహేశ్వరి, రషీదా, ప్రమీల, ప్రిన్సిపాల్ సరిత, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా కేటీఆర్, హరీష్ రావును కలిసిన రవీందర్ యాదవ్

### రవీందర్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, హరీష్ రావు

### కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి యువనేత, భారాస పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ కు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావుల ఆశీస్సులను రవీందర్ యాదవ్ తీసుకున్నారు. అనంతరం కేటీఆర్, హరీష్ రావు మాట్లాడుతూ.. పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న రవీందర్ యాదవ్ కు రానున్న రోజుల్లో మంచి అవకాశం లభిస్తుందని స్పష్టం చేశారు. శేరిలింగంపల్లిలో రానున్న ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని సూచించినట్లుగా ఆయన వెల్లడించారు. కష్టపడిన కార్యకర్తలకు పార్టీ అవకాశం ఇస్తుందన్నారు. ఉద్యమకాలం నుంచి పార్టీ కోసం రవీందర్ యాదవ్ శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ నిర్ణయమే శిరోధార్యంగా పని చేసి విజయతీరాలకు చేర్చారని ప్రశంసించారు. శేరిలింగంపల్లిలో పార్టీ బలోపేతం దిశగా మరింత కృషి చేయాలన్నారు. జన్మదినం సందర్భంగా కేటీఆర్, హరీష్ రావును కలిసిన రవీందర్ యాదవ్ కు.. కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. భారాస పార్టీ ముఖ్య నేతలు సైతం విష్ చేశారు. రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణపై కేటీఆర్, హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీస్సులు తీసుకున్న రవీందర్ యాదవ్ కు ఈ సందర్భంగా మంచి భవిష్యత్ ఉందని సూచించారు. అనంతరం రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ప్రతి ఎన్నికల్లో భారాసదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ సూచనలతో పార్టీ బలోపేతం దిశగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# దేవరకొండ దర్గా భూమి ఆక్రమణలో మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం?

### అక్రమ ప్రహరీ గోడ తొలగింపునకు చర్యలు లేవని దర్గా ముతవలీల ఫిర్యాదు



దేవరకొండ వార్త మిర్రర్ అక్టోబర్ 13 ::::::

దేవరకొండ పట్టణంలోని సయ్యద్ హాజ్రత్ సులేమాన్ షావాలి ఖద్రి దర్గాకు చెందిన ఇనాం భూమి (సర్వే నెం. 405) ఆక్రమణకు గురవుతున్నా మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని దర్గా ముతవలీలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని అక్రమ ప్రహరీ గోడ కట్టడాలు తొలగించాలని నిర్లక్ష్యం వహించిన కమిషనర్‌పై విచారణ జరిపించాలని కోరుతూ దర్గా ముతవలీలు సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.అక్రమ గోడ తొలగింపులో జాప్యం:దర్గా ముతవలీలు తమ వినతిలో తెలిపిన వివరాల ప్రకారం... దర్గాకు చెందిన సర్వే నెం. 405లోని ఇనాం భూమిలో (ఎస్‌బీఐ ఏటీఎం వెనుకల) కొంతమంది వ్యక్తులు అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించారు. దీనిపై తాము తేది: 15-09-2025 నాడు లిఖితపూర్వకంగా మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు."వక్ఫ్ భూమి, మాకు సంబంధం లేదు":ఈ విషయంపై కమిషనర్‌ను సంప్రదించగా ఆయన "ఈ భూమి వక్ఫ్ బోర్డుకు సంబంధించినది మాకు ఎలాంటి సంబంధం ఉండదు" అని "ఈ విషయం ఎంఆర్‌ఓ చూసుకుంటారు" అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు ముతవలీలు కలెక్టర్‌కు వివరించారు. నిబంధనల ఉల్లంఘన: ప్రభుత్వ స్థలాలలో ముఖ్యంగా వక్ఫ్ బోర్డు వంటి ధార్మిక సంస్థల స్థలాలలో అక్రమ కట్టడాలను నిరోధించి వాటిని తొలగించాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్‌కు ఉంటుందని కానీ ఆయన తన బాధ్యతను విస్మరించారని ముతవలీలు పేర్కొన్నారు. సర్వే నెం. 753లోని వక్ఫ్ భూమిలో అక్రమ కట్టడాలను కూల్చివేసిన కమిషనర్ కోట్ల విలువైన 405 సర్వే నంబర్ విషయంలో చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని వారు తెలిపారు. ముతవలీల డిమాండ్లు: కమిషనర్ నిర్లక్ష్యం కారణంగా కోట్ల విలువైన దర్గా భూమి ఆక్రమణదారుల పరమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని ?సర్వే నెం. 405లోని అక్రమ ప్రహరీ గోడను వెంటనే తొలగించాలని నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ కమిషనర్‌పై శాఖాపరమైన విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని దర్గా ముతవలీలు కోరారు.

# జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు తథ్యం

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి

దేవరకొండ అక్టోబర్ 13 వార్త మిర్రర్::తెలంగాణ రాష్ట్రంలో ఉప ఎన్నికల్లో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో ఉప ఎలక్షన్ లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా యువజన కాంగ్రెస్ అధ్యర్యంలో నిర్వహించిన సభను ఉద్దేశించి ప్రసంగించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి-తిరుపతి.ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ప్రసంగించిన లక్ష్మి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి , స్టేట్ ఇంచార్జ్ ఖాలీద్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పాల్గొనడం జరిగింది.





# శ్రీలలితాంబిక ఆలయంలో గ్రీన్ వుడ్ విద్యార్థులకు అక్షరాభ్యాసం

వార్త మిర్రర్ రాయికల్ అక్టోబర్ 13 : జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని గ్రీనువుడ్ పాఠశాలకు చెందిన నర్సరీ మరియు ఎల్కేజీ విద్యార్థులకు లలితాంబిక ఆలయంలో పురోహితుల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. పురోహితులు పిల్లలకు సరస్వతి మంత్రాన్ని ఉపదేశించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే జ్ఞానం పెరుగుతుందని, అది చిన్నతనం నుండే అలవాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి, ప్రధానో పాధ్యాయులు రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ ఎత్తున చేరికలు చోటుచేసుకున్నాయి. నార్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకుడు ముక్తార్ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ చేరికలు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్ ఛార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో జరిగాయి. చేరిన నాయకులు, కార్యకర్తలకు ఇద్దరు నేతలు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సబితా ఇంద్రా రెడ్డి, కార్తీక్ రెడ్డి కష్టపడే కార్యకర్తలకు పార్టీలో సముచిత గౌరవం, బాధ్యతలు కల్పిస్తాం. ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం చేయడం, రాబోయే ఎన్నికల్లో విజయాన్ని సాధించడం మన అందరి ప్రధాన లక్ష్యం అని తెలిపారు.తాజా చేరికలతో రాజేంద్రనగర్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలపడిన వాతావరణం నెలకొంది. పల్లెలు, పట్టణాలన్నీ బీఆర్ఎస్ వైపు మొగ్గుచూ పుతున్నాయని స్థానిక నాయకులు తెలిపారు.



# దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కల నెరవేరబోతుంది మాదిరెడ్డిపల్లి నుండి గుల్లగూడ రైల్వే స్టేషన్ రోడ్ మంజూరు



నవాబ్ పెట్ అక్టోబర్ 13 వార్త మిర్రర్

నవాబ్ పెట్ మండల పరిధిలోని మాదిరెడ్డి పల్లి గ్రామం నుండి లింగంపల్లి మీదుగా గుల్లగూడ రైల్వే స్టేషన్ కు ప్రతి రోజు కొన్నివేల సంఖ్యలో ప్రజలు ఉద్యోగ రీత్యా వ్యాపార చదువుల కొరకు తరలి వెళ్తుంటారు వర్షాకాలం వస్తే చుట్టూ ఇతర గ్రామాలు దాటి వెళ్ళడానికి అదనంగా 10 కిలో మీటర్ల దూరం అవుతుంది మాదిరెడ్డి పల్లి గ్రామం నుండి గుల్లగూడ రైల్వే స్టేషన్ వరకు గతంలో బి టి రోడ్ మంజూరు అయిన పట్టించుకునే నాథుడు లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగ్గడి అక్కడే అన్నట్టు ఉండే ప్రతి రోజు రైతులు రోజువారి కూలీలకు ఇబ్బంది కలిగేది ఈ దృశ్యాలు కళ్ళారా చూసిన గ్రామ యువకులు బీజేపీ నాయకుల మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం చొరవతో ఇటీవల ఏంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి రహదారి నిర్మాణానికి వినతి పత్రం సమర్పించిన రెండు రోజులలో ఏంపి స్పందించి ఈ రహదారిని సిఆర్ఆర్ పథకం కింద నిర్మించాలని మంత్రి సీతక్కను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పరమటి శ్రీకాంత్ రెడ్డి జి. శ్రీశైలం ఎస్. మల్లేశ్ కే. శ్రీశైలం సింగీతం చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు




# పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా రక్తహీనతపై అవగాహన

మిర్యాలగూడ అక్టోబర్ 13:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమాలు భాగంగా సీడీపీఓ రేఖల మమత ఆధ్వర్యంలో సోమవారం అన్నారం సెక్టార్ పరిధి వెంకటాద్రి పాలెంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ ఎస్.రాధిక మాట్లాడుతూ పిల్లలు తినే పోషకాహారం రక్తహీనతకు గురి కాకుండా తీసుకునే ఆహారాలు గురించి తల్లులు పిల్లలకి అలాగే కిశోర బాలికలు రుతుచక్రం సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.సాగరయ్య మాట్లాడుతూ పిల్లలు అందరూ చిరుధాన్యాలుపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. కేవలం వరి అన్నమే కాకుండా అన్ని రకాల చిరుధాన్యాలు పోషకాహారంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కవిత సునీత శారద యశోద నసీమా సుల్తానా ఆయా సైదమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు దస్తగిరి శైలజ గ్రామస్తులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు



# గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన సదస్సు

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 13( వార్త మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా మహిళలు పిల్లలలో పౌష్టిక ఆహార లోపాన్ని నివారించే లక్ష్యంతో ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.శ్రీదేవి, డాక్టర్ జ్యోష్ణ,సూపవైజర్ వరలక్ష్మి విచ్చేసి మాట్లాడుతూ గర్భధారణ సమయంలో శిశువులకు తీసుకోవలసిన సమతుల్య ఆహారం గురించి వివరించి పౌష్టిక ఆహార కిట్ల వినియోగాన్ని ప్రోత్సహించారు. అనంతరం స్థానిక మహిళలలో ఆరోగ్యం మరియు పారిశుద్ధ పద్ధతులపై మరింత అవగాహన కల్పించారు. పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు రక్తహీనత నివారణ మార్గాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం మేరీ అలాగే అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



# జిషాన్ పటేల్ కు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ ప్రధానం

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 13( వార్త మిర్రర్):

టి.టి.టి.డబ్ల్యూ.ఎస్ 247 బ్యాచ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ జిషన్ అలీ పటేల్ కి ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ సర్టిఫికెట్ ని హైదరాబాదులోని కత్రియ హోటల్ లో సమావేశం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ శ్రీ గంప నాగేశ్వరరావు, కే.మాధవి, రామచంద్రుడు, ఎల్.రమేష్ ఇంచార్జ్ పరమేష్ పర్వతం విచ్చేసి వారి చేతుల మీదగా ప్రధానం చేశారు.ఈ సందర్భంగా తులసి కృష్ణ, ఉమర్ మాట్లాడుతూ ట్రైనింగ్ సమయంలో జిషాన్ పటేల్ చూపించిన అద్భుతమైన నాయకత్వం నైపుణ్యం కమ్యూనికేషన్ స్కిల్స్ సానుకుల దృక్పథం అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నదని అనేక మందికి ప్రేరణంగా నిలవాలని ఆకర్షించారు

# రైలు కార్యకలాపాల భద్రతపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 13 ....దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సోమవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, వివిధ శాఖలకు చెందిన ప్రధాన విభాగాధిపతులతో కలిసి జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల భద్రతపై వివరణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు మరియు నాందేడ్ డివిజన్ల మొత్తం ఆరు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈ భద్రతా సమీక్ష సమావేశంలో ప్రయాణీకుల మరియు రైలు నిర్వహణలో భద్రతను నిర్ధారించడానికి ట్రాక్‌ల నుండి తీసిన వ్యర్థ సామగ్రిని సకాలంలో తొలగించడం యొక్క ప్రాముఖ్యతపై దృష్టిసారించారు. స్టేషన్లలో హింగ్డ్ స్కాచ్ బ్లాక్‌ల ట్రయల్ అమలును ఆయన సమీక్షించారు. విద్యుదాఘాత సంఘటనలను నివారించడానికి ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్ (టి.ఆర్.డి) సిబ్బంది భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని నొక్కి చెప్పారు. తరువాత జనరల్ మేనేజర్ లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద ఓపెన్ రోడ్ ట్రాఫిక్‌ను అప్రమత్తంగా పర్యవేక్షించాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు మరియు గేట్‌మెన్ మరియు రైల్వే సిబ్బందిని సరైన రీతిలో విధులను కేటాయించి వారిని వినియోగించుకోవాలని తెలిపారు. ఆకతాయిల వల్ల కలిగే సిగ్నల్ కేబుల్ కోతలను పరిష్కరించడంలో అధికారులు వేగంగా స్పందించడాన్ని ప్రశంసించారు. పశువుల రన్ ఓవర్ కేసులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. నిఘాను పెంచడానికి గూడ్స్ షెడ్‌లు మరియు ప్రైవేట్ సైడింగ్‌ల వద్ద సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. సజావుగా రైలు కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడానికి వాటి కార్యాచరణను నిర్ధారించే ఫాగ్ సేఫ్ పరికరాలు మరియు జి.పి.ఎస్



ట్రాకర్ల కార్యాచరణ సంసిద్ధతను నొక్కి చెప్పారు. అదనంగా, భద్రతా ప్రమాణాలను పెంచడానికి లోకోమోటివ్‌లు, రోలింగ్ స్టాక్, విద్యుత్ వ్యవస్థలు మొదలైన వాటిపై ఖచ్చితమైన డేటాను పొందుపరచడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.జనరల్ మేనేజర్ సమావేశాన్ని ముగిస్తూ, క్షేత్రస్థాయి పర్యవేక్షణలను తీవ్రతరం చేయాలని , భద్రతా సంబంధిత సమస్యలు మరియు ప్రమాద విచారణలను సకాలంలో పరిష్కరించాలని పిలుపునిచ్చారు. భద్రతా విభాగ సిబ్బందికి రిఫ్రెషర్ కోర్సుల ద్వారా క్రమం తప్పకుండా శిక్షణ మరియు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. జనరల్ మేనేజర్ భద్రత అనేది నిరంతర బాధ్యతని మరియు జోన్ వ్యాప్తంగా రోజువారీ కార్యకలాపాలలో చేర్చాలని, చురుకైన, జవాబుదారీ భద్రతా సంస్కృతిని పెంపొందించాలని పునరుద్ఘాటించారు.

# నికార్సైన బీజేపీ కార్యకర్త గడ్డం మహేందర్‌కు - కన్నీటి వీడుకోలు

ఊర్కొండ మండల కేంద్రం ఒక దీపంలా వెలిగిన పేరు గడ్డం మహేందర్.తను కేవలం ఇక్కడ పుట్టినవాడే కాదు.ఈ నేల మీద ఆశల బీజం నాటినవాడు, ప్రజల మనసుల్లో ఆశయాల కిరణం వెలిగించినవాడు.పుట్టింది కటిక పేదరికంలో ఆకలి వేసిన కానీ ఆత్మగౌరవం ఎప్పుడూ తలవంచలేదు. అదే అతన్ని రాజకీయాల్లోకి నడిపించింది .గెలుపు కోసం కాదు - సేవ కోసం.పదవుల కోసం కాదు %-% ప్రజల కోసం.బీజేపీ జెండా ఎత్తుకొని విలువల కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహా నాయకుడు గడ్డం మహేందర్.సేవే శ్వాసగా గడిపిన జీవితం ఆయనదిఉజ్వల యోజన ద్వారా ఊర్కొండ మండలంలోని పేదింటికీ వంటగ్యాస్ అందించడంలో ముందుండాడు.- వృద్ధులకు నేత్ర చికిత్సలు చేయించి, తిరిగి చూపు తెచ్చినవాడు.- వేదిక పై కంటే,ప్రజల మధ్య తిరిగినవాడు.- పార్టీ కార్యకర్తగా కాకుండా, సేవకారుడిగా నిలిచినవాడు.- ఆయన జీవితానికి ఓటమి అర్థం కాదు, గెలుపు గర్వం కాదు.ఆయన మానవతా పోరాటానికి మదిలో స్నేహం, గుండెల్లో నమ్మకం మాత్రమే పునాది.బీజేపీ కుటుంబం నుండి మా కన్నీటి వీడుకోలు మిత్రమాగడ్డం మహేంద్ర సేవలకు గుర్తుగా, భారతీయ జనతా పార్టీ ఊర్కొండ మండల శాఖఆయన భార్యకి ఆర్థిక సహాయంగా రూ “10,000 అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ మొత్తం పెద్దది కాదు. కానీ, మా మనసుల్లో ఆయన స్థానం మాత్రం అమోఘం.- నీ పయనం ఆగిపోయింది కానీ,నీ ఆశయాల దారిలో మేము పయనిస్తాం.- నీ పోరాటం ముగియలేదు అది ఇప్పుడు మా చేతుల్లో వెలుగునిచ్చే దీపం (టార్చ్ లైట్) అయ్యింది.నీ ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ... ఊర్కొండ మండల బీజేపీ కుటుంబం తరఫున నీకు మా కన్నీటి వీడుకోలు.



# బీసీ విద్యార్థి జేఏసీ ఏర్పాటుకై కార్యచరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 13.... తెలంగాణ రాష్ట్రంలో అనేక ఉద్యమాలకు వేదికగా నిలిచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే ఉద్యమంలో భాగస్వామ్యం కానుంది.సోమవారం ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ అధ్యక్షత వహించిన సమావేశంలో పలు విద్యార్థి సంఘాలు బీసీ ఉద్యమానకి మద్దతు తెలిపాయి.బీసీల సమస్యే ఈ దేశ సమస్య అని.... మరో సామాజికి ఉద్యమానికి ఓయూ వేదికి కావలసిన అవసరం ఉందని విద్యార్థి సంఘాల నాయకులు ఏకాభిప్రాయం తెలియచేశారు.తెలంగాణ ఉద్యమ తరహాలో విద్యార్థి జేఏసీ ఏర్పాటు చేసి పల్లె పల్లెన ఉద్యమ ఆవశ్యకతను తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ నెల 15న ఆర్ట్స్ కాలేజ్ న్యూ సెమినార్ హాల్‌లో జరగబోయే ఐక్య కార్యచరణ సమావేశానికి అన్ని విద్యార్థి సంఘాలు,ప్రొఫెసర్లు,మేధావులు,కళాకారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు ఆర్ ఎన్ శంకర్,అంసా అధ్యక్షులు నామ సైదులు,పొలిటికల్ జేఏసీ వలిగొండ నర్సింహ,నాయి బ్రాహ్మణ విద్యార్థి



సంఘం అధ్యక్షులు రవి,సమాజికి ఉద్యమకారుడు శ్రీకాంత్,ఎస్ఎఫ్ ఓయూ ప్రెసిడెంట్ మంద రాజు,టిఎస్‌పి ఓయూ ప్రెసిడెంట్ నూకల మధు,ఏఐబీసీ గణేష్ గౌడ్,ఏఐఎస్ఎఫ్ అశ్వన్,భాస్కర్‌తో పాటు విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

### కందుకూరు మండలంలో గులాబీకి ఎదురుదెబ్బ

### కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించిన లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 : మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు కు కంచుకోటగా మారుతుంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో ఫ్యూచర్ సిటీ ఐకానిక్ గా నిలవటంతో ప్రజలు హస్తంపార్టీ వైపు మొగ్గుతున్నారు.ఇవాళ దాసర్లపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకులు జంబుల శివరాంరెడ్డి సహా పలువురు నేతలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందూరి యుగంధర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో భారీగా చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేఎల్ఆర్... పాత, కొత్త తేడా లేకుండా అందరికీ సమాన అవకాశాలు, గౌరవం కల్పిస్తామని చెప్పారు. ఫ్యూచర్ సిటీతో మహేశ్వరం %-% మహానగరంగా అభివృద్ధి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలిచి బహుమతిగా ఇద్దామని



సూచించారు.భవిష్యత్ తరాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నేతలు పాల్గొన్నారు.





# టీడీఎస్ రూల్స్..
# కొత్త సెక్షన్: రూ. 20వేలు దాటితే..

2025 బడ్జెట్‌లో ప్రవేశ పెట్టుబడి, చట్టంలో చోటు చేసుకున్న టీడీఎస్‌కి సంబంధించిన అంశాల రూల్స్ గురించి ఈ వారం తెలుసుకుందాం. ఇవన్నీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి అంటే నడుస్తున్న సంవత్సరానికి అమల్లోకి వచ్చాయి. 2025 ఏప్రిల్ 1 నుంచి అమల్లో పెట్టారు. భాగస్వామ్య సంస్థల్లో భాగస్వాములకు జీతం లేదా పారితోషికం మొదలైనవి ఇవ్వడం పరిపాటి. సెక్షన్ 194 క్యూ కొత్తగా వచ్చింది. సంస్థ చేసే చెల్లింపులు సంవత్సరానికి రూ. 20,000 దాటితే టీడీఎస్ వర్తిస్తుంది.



# మెడికల్ విద్యార్థికి ఆర్థిక సహాయం

### బండేలా రామచంద్రారెడ్డి

కల్వకుర్తి అక్టోబర్ 13 వార్త మిర్రర్ ప్రతినిధి:-విద్యనే శక్తికి మూలం.చదువే దేశాభివృద్ధికి మూలస్తంభం.ఈ భావజాలంతో, మెడికల్ విద్యార్థి కి ఆర్థిక సహాయంగా బిజెపి సినియర్ నాయకుడు బండెల రాంచంద్రారెడ్డి రూ. 21,000 విలువైన లాప్టాప్ ను బిజెపి మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి చేతుల మీదగా విద్యార్థికి అందించడం జరిగింది. విద్యార్థులకు మానసికంగా, ఆర్థికంగా మద్దతు ఇచ్చే సంకల్పాన్ని ప్రకటించారు. ఈ ప్రోత్సాహక కార్యక్రమం గ్రామంలోని,నగరంలోని ప్రతిభావంతులై, ఆర్థికంగా వెనుకబడ్డ విద్యార్థులను గుర్తించి వారికి అండగా ఉండి, విద్యార్థులు చదువులో ముందుండి, భవిష్యత్తులో దేశానికి కీర్తి తీసుకురావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోగుర్రాల రాంభూపాల్ రెడ్డి,మంగళపల్లి రామ్ రెడ్డి, ఆవంచ కృష్ణమూర్తి,రచ్చ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# సగ్గు బియ్యం ప్రయోజనాలు తెలిస్తే.. ఎగబడి తింటారు.





సగ్గు బియ్యం కండరాలు బలపడటానికి కూడా ఉపయోగపతాయి. విటమిన్ %ఖ% ఉండటంవల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ముఖ్యంగా వ్యాధిబారిన పడ్డవారు లేదంటే, వ్యాయామం చేసిన తరువాత తీసుకుంటే అద్భుత ఫలితాన్నిస్తుంది. సగ్గు బియ్యం నీటిని బాగా గ్రహిస్తుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి సహాయపడుతుంది. సగ్గు బియ్యం, లేదా సబుదానా అనేది ఆరోగ్యకరమైన, అనేక ప్రయోజనాలు కలిగిన అతి ముఖ్యమైన ఆహార పదార్థం. ఇది చాలా రకాల వంటకాలలో ఉపయోగించవచ్చు. ఎలా తీసుకున్న కూడా ఆరోగ్యానికి బోలెడన్నీ ప్రయోజనాలను అందిస్తుంది. అనేది అనేక భారతీయ వంటకాలలో ప్రధాన పదార్థం. ఇది తాటి చెట్టు నుండి తీసిన రసాన్ని పిండి చేసి తయారు చేస్తారు. ఇది చాలా సులభంగా జీర్ణమవుతుంది. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఆహారంలో సగ్గుబియ్యం తీసుకోవటం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..సగ్గు బియ్యంలో శరీరానికి చలువ చేసే లక్షణాలున్నాయి పుష్కలంగా ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిని పాలు, చక్కెర పోసి పాయసంలా వండుకుని తింటే శరీరానికి చలువ చేస్తుంది. ఎండలో తిరిగే వారు ఈ సగ్గుబియ్యం పాయసం తీసుకుంటే వడదెబ్బకు గురికాకుండా కాపాడుతుంది. సగ్గుబియ్యం తిసుకుంటే తక్షణమే శక్తి లభిస్తుంది. ఊబకాయం ఉన్నవాళ్లు ఈ సగ్గుబియ్యం తీసుకోవడంవల్ల శరీరంలో కొవ్వు కరుగుతుంది. శరీరంలోని కొలెస్టరాల్ స్థాయిలు సమతాస్థితిలో ఉంటాయి. అందువల్ల ఆరోగ్యంగా ఉండటమేగాక బరువు కూడా తగ్గుతారు. ఈ చెట్లకు బంగారం పండుతుంది..! తాజా పరిశోధనతో సరికొత్త ఆధారం..జీర్ణ సమస్యలు ఉన్నవాళ్లు సగ్గు బియ్యం తింటే ఆ సమస్యల నుంచి క్రమంగా బయట పడవచ్చు. అంతేకాదు, సగ్గు బియ్యం ఫైబర్‌కు మంచి మూలం. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మలబద్ధకాన్ని నివారిస్తుంది. గ్యాస్ ప్రాబ్లమ్స్, బ్లోటింగ్ వంటి సమస్యలకు కూడా సగ్గు బియ్యంతో పరిష్కారం లభిస్తుంది. విరేచనాలతో ఇబ్బంది పడుతున్న వారికి కూడా సగ్గుబియ్యం దివ్యౌషధంగా పనిచేస్తుంది. విరేచనాల సమయంలో సగ్గు బియ్యం తీసుకుంటే తక్షణమే ఫలితం కనిపిస్తుంది. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. జ్వరం, విరేచనాలు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పుడు సగ్గుబియ్యాన్ని జావ రూపంలో తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది.సగ్గు బియ్యం కండరాలు బలపడటానికి కూడా ఉపయోగపతాయి. విటమిన్ %ఖ% ఉండటంవల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ముఖ్యంగా వ్యాధిబారిన పడ్డవారు లేదంటే, వ్యాయామం చేసిన తరువాత తీసుకుంటే అద్భుత ఫలితాన్నిస్తుంది. సగ్గు బియ్యం నీటిని బాగా గ్రహిస్తుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి సహాయపడుతుంది.ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది, ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. సగ్గు బియ్యం గర్భిణీలకు, పిల్లలకు అవసరమైన ఫోలిక్ యాసిడ్ ఇతర ముఖ్యమైన విటమిన్లను అందిస్తుంది. ఇది చర్మాన్ని మెరుగుపరచడానికి ముడతలు ఏర్పడకుండా నిరోధించడానికి సహాయపడుతుంది. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)సగ్గు బియ్యం ప్రయోజనాలు తెలిస్తే.. ఎగబడి తింటారు..!సగ్గు బియ్యం కండరాలు బలపడటానికి కూడా ఉపయోగపతాయి. విటమిన్ %ఖ% ఉండటంవల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ముఖ్యంగా వ్యాధిబారిన పడ్డవారు లేదంటే, వ్యాయామం చేసిన తరువాత తీసుకుంటే అద్భుత ఫలితాన్నిస్తుంది. సగ్గు బియ్యం నీటిని బాగా గ్రహిస్తుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి సహాయపడుతుంది. సగ్గు బియ్యం, లేదా సబుదానా అనేది ఆరోగ్యకరమైన, అనేక ప్రయోజనాలు కలిగిన అతి ముఖ్యమైన ఆహార పదార్థం. ఇది చాలా రకాల వంటకాలలో ఉపయోగించవచ్చు. ఎలా తీసుకున్న కూడా ఆరోగ్యానికి బోలెడన్నీ ప్రయోజనాలను అందిస్తుంది. అనేది అనేక భారతీయ వంటకాలలో ప్రధాన పదార్థం. ఇది తాటి చెట్టు నుండి తీసిన రసాన్ని పిండి చేసి తయారు చేస్తారు. ఇది చాలా సులభంగా జీర్ణమవుతుంది. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఆహారంలో సగ్గుబియ్యం తీసుకోవటం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..సగ్గు బియ్యంలో శరీరానికి చలువ చేసే లక్షణాలున్నాయి పుష్కలంగా ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిని పాలు, చక్కెర పోసి పాయసంలా వండుకుని తింటే శరీరానికి చలువ చేస్తుంది. ఎండలో తిరిగే వారు ఈ సగ్గుబియ్యం పాయసం తీసుకుంటే వడదెబ్బకు గురికాకుండా కాపాడుతుంది. సగ్గుబియ్యం తిసుకుంటే తక్షణమే శక్తి లభిస్తుంది. ఊబకాయం ఉన్నవాళ్లు ఈ సగ్గుబియ్యం తీసుకోవడంవల్ల శరీరంలో కొవ్వు కరుగుతుంది. శరీరంలోని కొలెస్టరాల్ స్థాయిలు సమతాస్థితిలో ఉంటాయి. అందువల్ల ఆరోగ్యంగా ఉండటమేగాక బరువు కూడా తగ్గుతారు. ఈ చెట్లకు బంగారం పండుతుంది..! తాజా పరిశోధనతో సరికొత్త ఆధారం.. జీర్ణ సమస్యలు ఉన్నవాళ్లు సగ్గు బియ్యం తింటే ఆ సమస్యల నుంచి క్రమంగా బయట పడవచ్చు. అంతేకాదు, సగ్గు బియ్యం ఫైబర్‌కు మంచి మూలం. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది మలబద్ధకాన్ని నివారిస్తుంది. గ్యాస్ ప్రాబ్లమ్స్, బ్లోటింగ్ వంటి సమస్యలకు కూడా సగ్గు బియ్యంతో పరిష్కారం లభిస్తుంది. విరేచనాలతో ఇబ్బంది పడుతున్న వారికి కూడా సగ్గుబియ్యం దివ్యౌషధంగా పనిచేస్తుంది. విరేచనాల సమయంలో సగ్గు బియ్యం తీసుకుంటే తక్షణమే ఫలితం కనిపిస్తుంది. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. జ్వరం, విరేచనాలు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పుడు సగ్గుబియ్యాన్ని జావ రూపంలో తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది. సగ్గు బియ్యం కండరాలు బలపడటానికి కూడా ఉపయోగపతాయి. విటమిన్ ఉండటంవల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ముఖ్యంగా వ్యాధిబారిన పడ్డవారు లేదంటే, వ్యాయామం చేసిన తరువాత తీసుకుంటే అద్భుత ఫలితాన్నిస్తుంది. సగ్గు బియ్యం నీటిని బాగా గ్రహిస్తుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి

### అంజీర్ పండ్ల అసలు రహస్యం తెలిస్తే ఎగిరి గంతేస్తారు..! కానీ ఓ కండీషన్..

అంజీర్ పండ్లలోని పోషకాలు ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషించడమే అందుకు కారణం. అంజీర్ పండ్లను క్రమం తప్పకుండా తినడం వల్ల జీర్ణక్రియ పెరుగుతుంది. రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. పురుషుల సంతానోత్పత్తి సమస్యలను సైతం చిటికెలో నయం చేస్తుంది..ఆరోగ్యానికి మేలు చేసే అంజీర్ పండ్లకు పురాతన కాలం నుంచి ఆయుర్వేదంలో విశిష్ట స్థానం ఉంది. వీటిల్లోని పోషకాలు ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషించడమే అందుకు కారణం. అంజీర్ పండ్లను క్రమం తప్పకుండా తినడం వల్ల జీర్ణక్రియ పెరుగుతుంది. రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. పురుషుల సంతానోత్పత్తి సమస్యలను సైతం నివారిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇంకా ఎన్నెన్ని లాభాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుందిఅంజీర్ పండ్లలో అధిక స్థాయిలో ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. అంజీర్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడు తుంది. పేగులు శుభ్రంగా ఉంటాయి. గుండె రక్షణ రక్షణ అంజీర్ పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రిస్తాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అంజీర్ ఆకుల రసం కూడా మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది ఇన్సులిన్ ప్రభావాన్ని పెంచడంలో సహాయపడుతుంది. ఎముకలకు బలం కాల్షియం, భాస్వరం, మెగ్నీషియం ఉండటం ఎముకలు, దంతాలకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.రోగనిరోధక శక్తి పెంపుఅంజీర్ పండ్లలో విటమిన్ సి, విటమిన్ కె, వివిధ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. అంజీర్ పండ్లలో సహజ చక్కెరలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇది అలసటను తొలగించి, శక్తిని పెంచడంలో సహాయపడుతుంది.రక్త ప్రసరణ మెరుగుఅంజీర్ పండ్లు తినడం వల్ల రక్త ప్రవాహం సాధారణీకరిస్తుంది. లైంగిక అవయవాలకు తగినంత రక్త సరఫరా ఉన్నప్పుడు, అంగస్తంభన నాణ్యత మెరుగుపడుతుంది. సంతానోత్పత్తి పెరుగుతుంది.యాంటీఆక్సిడెంట్ ప్రభా వంనేటి జీవనశైలిలో కాలుష్యం, ఒత్తిడి, ధూమపానం, ఆల్కహాల్ శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని కలిగిస్తాయి. ఇది స్పెర్మ్ ను దెబ్బతీస్తుంది. అంజీర్ పండ్లలో ఉండే ఫ్లేవనాయిడ్, పాలీఫెనాల్ సమ్మేళనాలు ఈ హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను నాశనం చేయడం ద్వారా స్పెర్మ్‌ను రక్షిస్తాయి.